క్రీడా స్ఫూర్తితో కలిసిమెలసి ఉండాలి

టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

ఇబ్రహీంపట్నం, జనవరి 7, ప్రభాతవార్త: ప్రతి ఒక్క క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో కలిసిమెలసి ఉండాలని, క్రీడల్లో గెలుపోటములు సహజమని టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మంచాల మండల కేంద్రం లో సూపర్ స్టార్ యూత్ అధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డి, సిఐ కాశీ విశ్వనాథ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసాని, శరీరదారుడ్యానికి దోహద పడతాయన్నారు.ఎంపిటిసి నరేందర్ రెడ్డి, మంచాల ఎస్ఐలు లాలయ్య, సతీష్, నాయకులు కమలాకర్ రెడ్డి, మాంకాల దాసు, శ్రీనివాస్, యూత్ సభ్యులు, క్రీడాకారులు తదితరులున్నారు.

ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించిన సిఈఓ దీపక్ కుమార్

ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న దీపక్ కుమార్

జిల్లెడు చౌదరిగూడ, జనవరి 07,(ప్రభాతవార్త): తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటి పథకాలు అమలులో భాగంగా నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో స్వీరకించిన దరకాస్తులను శనివారం నుంచి జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఆన్‌లైన్ చేస్తున్నారు. ఈ ఆన్‌లైన్ ప్రక్రిను ఆదివారం జిల్లా జడ్పి సిఈఓ దీపక్ కుమార్ పరిశీలించారు. గ్రామాల్లోని ప్రజల నుంచి తీసుకున్న దరకాస్తును పూర్తి స్థాయిలో పరిశీలించి ఆన్‌లైన్ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఎలాంటి తప్పులకు తావివ్వకుండ జాగ్రత్తలు తీసుకకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహేష్‌బాబు, ఎంపిఓ విజయ్‌కుమార్‌పాల్ తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో గుట్టల మల్లన్న జాతర

గిర్మాపూర్‌లోని గుట్టల మల్లన్నను దర్శించుకున్న మాజీ మంత్రి, బిజెపి జాయతీ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్

మేడ్చల్, జనవరి 7, ప్రభాతవార్త ః మేడ్చల్ మండలంలోని గిర్మాపూర్‌లో గల గుట్టల మల్లన్న జాతర ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి సంవత్సరం మొదటి ఆదివారం నిర్వహించే ఈ పండగను ఆలయ నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేసి ఆదివారం నిర్వహించారు. పచ్చని చెట్లు, కొండల మధ్య ఆహ్లాదకర వాతావరణంలో ఉన్న ఈ గుట్టల మల్లన్న జాతరకు గ్రామ ప్రజలతో పాటు మేడ్చల్ మండల ప్రజలు, సమీప ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి స్వామివారిని దిర్శంచుకన్నారు. మాజీ మంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలప్ప, రాజిరెడ్డి, అంజనేయులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

గుట్టల మల్లన్న స్వామికి ఎమ్మెల్యే మల్లారెడ్డి పూజలు

గిర్మాపూర్‌లో గుట్టల మల్లన్న జాతరలో దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్, జనవరి 7. ప్రభాతవార్త ః మేడ్చల్ మండలంలోని గిర్మాపూర్ గ్రామంలో కనుల పండుగగా నిర్వహించిన గుట్టల మల్లన్న జాతరకు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాలు, గుట్టల జాతరతో ప్రజల్లో భక్తి భావం పెంపొంది, ఉత్సాహంతో జీవిస్తారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి తెలిపారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, రఘుపతిరెడ్డి, బాలప్ప, రాజిరెడ్డి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ చంద్రశేఖర్‌కు డాక్టరేట్



ఇస్రో చైర్మన్ శ్రీధర్ నుంచి పట్టా అందుకుంటున్న ప్రొఫెసర్ చంద్రశేఖర్

ఘట్‌కేసర్, జనవరి 7, ప్రభాతవార్త: ఆరోరా డీమ్డ్ యూనివర్సిటీ ఆరోరా ఉన్నతవిద్యా, రీసెర్చ్ అకాడమీ సిఎస్ఇ విభాగం డీన్ సహాయ ప్రొఫెసర్ డాక్టర్ కె.చంద్రశేఖర్‌కు జెఎన్‌టి యు ఏహెచ్ పిహెచ్‌డి లభించింది. ఇస్రో చైర్మన్-స్పేస్ విభాగం కార్యదర్శి-డాక్టర్ పనికర్ సోమనాథ్, జెఎన్‌టియు వైస్‌చాన్సలర్ కట్టా నరసింహారెడ్డి, డైరక్టర్ ఎ.గోవర్ధన్, రిజిస్ట్రార్ ఎం.మంజూర్‌హుస్సేన్‌ల చేతుల మీదుగా చంద్రశేఖర్ పిహెచ్‌డి పట్టాను అందుకున్నారు. ఎంవిఎస్‌ఆన్ కంప్యూటర్‌సైన్స్ డీన్ కె.వేణుగోపాలరావు మార్గదర్శకత్వంలో 'ఆన్ ఎర్లాన్స్ ఫ్రేంవర్క్‌ఫర్ కార్డియాక్ డిజీజ్ క్లాసిఫికేషన్ యూజింగ్ ఫీచర్ రిడక్షన్ అండ్ ఆప్టిమైజేషన్ టెక్నిక్' అనే అంశంపై డేటా మైనింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై చంద్రశేఖర్ పరిశోధలను చేపట్టారని తెలిపారు. ఐడిఆర్‌బిటి విశిష్ట సహచరుడు పద్మశ్రీ ప్రొఫెసర్ బిఎల్.దీక్షాతులు, డిఆర్‌డిఓ, ఎఎస్ఎల్ శాస్త్రవేత్త స్వర్గీయ డాక్టర్ ప్రీతిచందను స్మరిస్తూ అంతటా వారి మార్గదర్శకత్వం, ప్రేరణ పొందినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా చంద్రశేఖర్‌ను అధ్యాపకులు, సహుద్యోగులు, బంధువులు అభినందించారు.

ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీ

ఒకరి పరిస్థితి విషమం.. నలుగురికి గాయాలు

కొడంగల్,జనవరి 7ప్రభాతవార్త ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో మరో 4గురికి గాయాలైన ఘనట ఆదివారం మండల పరిధిలోని ఊడిమేశ్వరం స్టేజీ సమీపంలో చోటుచేసుకుంది.పోలీసుల కథనం మేరకు..కస్తూరిపల్లికి చెందిన హజిమొద్దిన్ ద్విచక్ర వాహనంపై ప్యాలమద్ది గ్రామానికి చెందిన అత్త సలీమాతో కలిసి తాండూర్‌కు వెళ్ళి తిరిగా గ్రామానికి వస్తున్న క్రమంలో ఊడిమేశ్వరం స్టేజీ సమీపంలోకి రాగానే చిలుముల్‌మైలారం గ్రామం నుంచి అనంతయ్య, రాయప్ప,అశోక్‌లు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. సంఘటనలో హజిమొద్దిన్ కుడికాలు విరిగిపోయి తలకు తీవ్ర గాయాలైయ్యాయి.మిగితా నలుగురికి గాయాలు కావడంతో గమనించిన వాహనదారులు 108 వాహనానికి సమాచారం అందించడంతో అంబులెన్స్ వాహనంలో కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రధమ చికిత్స అనంతరం హజిమొద్దిన్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌కు తరలించారు.మిగితా నలుగురికి చికిత్స నిర్వహించారు.సంఘటనపై పోలీసులు కేసు నమోదుతోదర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

హస్తం పార్టీలో ప్రక్షాళన

చేవెళ్ల పార్లమెంట్‌పై సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి

స్థానిక నాయకుల పనితీరుపై ఆరా

తనదైన మార్క్‌లో పాలన

ప్రతినిధి,హైదరాబాద్,జనవరి 7.ప్రభాతవార్త: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పర్వం ముగిసాయి. స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడ్డాట్లు సామాచారం. ఇక పార్లమెంట్ ఎన్నికలే మిగిలా యి. తెలంగాణలో స్థానిక, జాతీయ పార్టీల అగ్రనా యకులు పార్లమెంట్ ఎన్నికలపై కసరత్తు చెస్తున్నారు. రెండు రోజుల క్రితం ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలపై నాయకులతో సమావేశాలు నిర్వహిచిన విషయం తెలిసిందే. కాగా జాతీయ పార్టీ కాంగ్రెస్ కూడ పార్లమెంట్ ఎన్నికల కొసం ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఇంచార్జిల నియామకాలు చేపట్టింది. ఈ నియామకాల్లో ఫైర్ బ్రాండ్‌గా పేరున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చేవెళ్ల, మహబూబ్‌నాగర్ పార్లమెంట్ స్థానాలకు కాంగ్రెస్ అగ్రనాయకత్వం ఇంచార్జిగా నియమిం చింది. చెవెళ్ల పార్లమెంట్ స్థానంలో మహేశ్వరం, చేవెళ్ల, పరిగి, వికారాబాద్, రాజేంద్రనగర్, తాండూరు, శేరిలింగంపల్లి అసెంబ్లి స్థానాలు ఉన్నాయి. ఇక మహబూబ్ నాగర్ పార్లమెంట్ పరిదిలో కొడంగల్, మహబూబ్‌నగర్, మక్తల్, దేవరకద్ర, నారాయణపేట్, జడ్చర్ల, షాద్‌నగర్ అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్ని కల్లో మహబూబ్‌నాగర్ పార్లమెంట్ స్థానంలోని అన్ని అసెంబ్లీల స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో మహేశ్వరం, చేవెళ్ల, శేరిలింగంపలి, రాజేంద్రనగర్ అసెంబ్లీ స్థానాలు బిఆర్ఎస్ కైవసం చేసుకుంది. పరిగి, వికారాబాద్, తాండూరు అసెంబ్లీలో కాం(గెస్‌పార్టీ కైవసం చేసుకంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అధిష్ఠానం చేవెళ్ల, మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాలకు ఇంచార్జగా నియమించడం తో నియోజకవర్గలు ప్రత్యేకతగా సంచరించుకుంది. ఆయన బాధ్యతలను స్థానిక నాయకులకు, అనుబంధ సంస్థల నాయకులకు అప్పజెప్పి వారి పనితీరును ఎప్పటికప్పుడు ప్రర్యావేక్షిస్తున్నారు.వాళ్ల పనితీరులో నామినేటెడ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక స్థానాలు కల్పించనున్నట్లు తెలుస్తుంది.దీంతో ఈ రెండు స్థానాల్లోని స్థానిక నాయకుల పనితీరుపై రేవంత్ రెడ్డి ఆరా తీస్తున్నారు. ఇందుకు ఆయన ప్రత్యేకంగా పలువురు అబ్జార్వర్లను నియమించుకున్నట్లు పలువురు చర్చిస్తున్నారు.ఈ రెండు స్థానాల్లో స్థానిక నాయకులకు అగ్ని పరిక్షకానుంది. అబ్జార్వర్లతో ఎప్పటికప్పుడు స్థానిక నాయకుల పనితీరును తెలుసుకుంటున్నట్లు తెలుస్తుంది.

పక్షాళన చేపట్టిన కాంగ్రెస్..

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయంతో అధికార పగ్గాలు చేపట్టింది. వచ్చే పార్లమెంట్ సమరంపై దృష్టి కేంద్రికరించింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ముందుకు పోతుంది.ఇందుకు పార్టీ అగ్ర నాయకత్వం ప్రక్షాళన చేపట్టింది. పార్టీలో పనిచేసే వారికే ప్రత్యేక స్థానం కల్పిస్తామని హామీలు ఇస్తుంది. రాష్ట్రంలోని వివిధ కార్పోరేషన్ల చైర్మెన్, జిల్లా స్థాయిలోని పలు సంస్థలకు, స్థానిక సంస్థలకు చైర్మెన్ పదవులు కట్టబెడతామని నాయకులకు హామీ ఇస్తుంది. ఈ హామీలతో ఆశావాహులు ఉత్సాహంతో పనిచేస్తారని అగ్రనాయకత్వం బావిస్తున్నట్లు సమాచారం. ఇదే విషయాన్ని సిఎం రేవంత్ రెడ్డి కూడ స్పష్టంచేసారు. నాయకుల పనితీరును చేసి పార్లమెంట్ స్థానాల్లో ప్రక్షాలన చేపట్టనున్నట్లు చర్చించుకుంటున్నారు.

పనితీరుపై ఆరా...

ఫైర్ బ్రాండ్‌గా పేరున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చేవెళ్ల, మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాలకు కాంగ్రెస్ అగ్రనాయకత్వం ఇంచార్జిగా నియమించింది. రేవంత్ రెడ్డి ఆ పార్లమెంట్ స్థానాల్లోని స్థానిక నాయకుల పనితీరుపై ఆరా తీస్తున్నారు. ఆయన బాధ్యతలను స్థానిక నాయకులకు, అనుబంద సంఘంగాలు యువజన.ఎన్ఎస్‌యుఐ సంస్థల నాయకులకు అప్పజెప్పి ఆ పనితీరును ప్రర్యావేక్షిస్తున్నారు. వాళ్ల పనితీరులో నామినేటెడ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక స్థానాలు కల్పింస్తానని హామీ ఇచ్చినట్లు సామాచారం. స్థానిక నాయకుల పనితీరును ప్రర్యావేక్షించడానికి ఆయన ఓ ప్రత్యేక టీంను ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తుంది.

జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలనలో దరఖాస్తుల వివరాలు

ఈ నెల 17వ తేదీలోపు దరఖాస్తులు ఆన్‌లైన్ పూర్తికి చర్యలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 7, ప్రభాతవార్త మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ప్రజా పాలనలో ప్రజల నుంచి 7లక్షల24వేల271ధర ఖాస్తులు అభయ హస్తంవి అందగ, ఇతర దరఖాస్తులు 1,91,425దరఖాస్తులు అందాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమం డిసెంబరు 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు జరిగిన ఈ కార్యక్ర మంలో ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు అందించ టానికి లబ్దిదారుల ఎంపిక కోసం ధరఖాస్తులను స్వీక రించటం జరిగింది. అయితే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో ఉన్న 61 గ్రామపంచాయతీల నుంచి 49వేల 588 దరఖాస్తులు అందినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. అదే విధంగ వివిధ మున్సిపాల్టీల 289 వార్డుల నుంచి 1,79,917ధరఖాస్తులు అందినట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఉన్న జిహెచ్ఎంసి ఏరియా 38కార్పోరేట్ వార్డు కార్యాలయాల నుంచి 4లక్షల94వేల766 ధరఖాస్తులు అందినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం ధరఖాస్తులు 7లక్షల24వేల271 ధరఖాస్తులు, ఇతర ధరఖాస్తులు 1,91,425 ప్రజాపాలనలో అందినట్లు తెలిపారు.

జిల్లాలో 61 గ్రామపంచాయతీలు, మున్సిపాల్టీలకు సంబంధించి 289 మున్సిపల్ వార్డులు, జిహెచ్ఎంసి పరిధిలోని 38 కార్పోరేట్ వార్డులు (మొత్తం 388 కేంద్రాలలో) ధరఖాస్తులను ప్రజాపాలన ద్వారా స్వీకరించటం జరిగింది. ఈ నెల 17వ తేదీ వరకు ప్రజాపాలనలో వచ్చిన ధరఖాస్తులను ఆన్‌లైన్ చేసి అప్‌లోడ్ చేయటానికి అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటికే 6వ తేదీ నుంచే ఆ ధరఖాస్తులను మున్సిపల్ కార్యాలయాల్లో, మండల కార్యాలయాల్లో ఆన్‌లైన్ చేసి అప్‌లోడ్ చేయటం ఆరంభమైంది. ఈ నెల 17వ తేదీలోపు పూర్తి చేయటానికి కలెక్టర్ గౌతమ్ ఆదేశాలు కూడ ఇవ్వటం జరిగింది. దీనిలో అధికారులు, సిబ్బంది ఇదే పనిలో ధరఖాస్తులను ఆన్‌లైన్ చేసి అప్‌లోడ్ చేయటంలో నిమగ్నమయ్యారని చెప్పవచ్చు. జిల్లా పరిధిలోని మేడ్చల్, మల్కాజ్‌గిరి, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రజాపాలన నిర్వహించి ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించటం జరిగింది.

మహనీయుల విగ్రహాలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి

గౌని నరసింహగౌడ్

విగ్రహం ధ్వసం చేసిన దుండగులను శిక్షించాలి

పలు గ్రామాల్లో నిరసన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

-సందర్శించిన ఇబ్రహీంపట్నం ఏసిపి శ్రీనివాస్‌రావు

నిరసన వ్యక్తం చేస్తున్న బహుజన నాయకులు, ధ్వంసం అయిన పాపన్న విగ్రహం

మాడ్గుల, జనవరి 7,ప్రభాతవార్త: దళిత బహుజనుల సామ్రాజ్య స్థాపన కోసం పోరాటం చేసిగోల్కొండ కోటను పాలిచిన దళితబహుజన భారత విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహంతో పాటు దేశ స్వతంత్ర పోరాటం చేసిన మహనీయుల విగ్రహాలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని మాడ్గుల మండల గౌడ సంఘం అధ్యక్షులు గౌని నరసింహాగౌడ్ అన్నారు. మాడ్గుల మండలంలోని అవురుపల్లిలో ఏర్పుటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాని శనివారం రాత్రి కొంతమంది దుండగులు తాగిన మైకంలో బీరు సీసాలు, రాళ్లతో బాది ధ్వసం చేశారు.అందుకు నిరసనగా ఆదివారం మండలంలోని అవురుపల్లి, ఇర్విన్, మాడ్గుల,సుద్దపల్లి,ఆర్కపల్లి గ్రామాలలో గౌడ సంఘం నాయకులు నిరసన,ధర్న,రాస్తారోకోల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ గౌడ్ మాట్లాడుతూ గ్రామాలలో మహనీయుల విగ్రహాలను రాత్రి వేళలో తాగిన మైకంలో ధ్వసం చేస్తున్నారని,ఇలా కొనసాగుతూ పోతే గ్రామాల్లో మహనీయుల విగ్రహాలు భవిషత్ తరాలకు కనిపించకుండా పోయే ప్రమాదం ఉందన్నారు.ప్రభుత్వం,పోలీస్‌శాఖ మహనీయుల విగ్రహాల వద్ద సీసీ కెమారాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దుండగులను కఠినంగా శిక్షించాలని,దండగులను కాపాడే ప్రయత్నం చేస్తే ఎంతటి వారైనా వారిని సమాజంలో తిరగకుండా చేస్తామని గౌని నరసింహగౌడ్ హెచ్చరించారు. అదేవిధంగా గ్రామాలలో పోలీస్ నిఘా వ్యవస్థకరువైన నేపథ్యంలో యువకులు తాగుడుకు బానిసై ఎక్కడపడితే అక్కడతాగి మద్యం సీసాలను పగలగొట్టడం జరుగుతున్నందున మహిళలు చిన్నరులు భయాందోళనకు గురవున్నారని పేర్కొన్నారు.అనంతరం మాడ్గుల పోలీస్ స్టేషన్‌లో కల్వకుర్తి తాలుక గౌడ సంఘం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.అవురుపల్లి గ్రామంలో సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఇబ్రహీంపట్నం ఏసిపి శ్రీనివాస్‌రావు సందర్శించారు. అనంతరం మాడ్గుల పోలీస్ స్టేషన్ వద్ద సంఘటన వివరాలు తెలుసుకున్నారు.



సిద్దాపూర్ అసైన్డ్ భూములను రీసర్వే చేపిస్తాం

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శేఖర్‌రెడ్డి

మాట్లాడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శేఖర్‌రెడ్డి

కొత్తూర్, జనవరి 7, ప్రభాతవార్త : సిద్దాపూర్ అసైన్డ్ ల్యాండ్‌లో నిజమైన రైతులకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారం శేఖర్‌రెడ్డి అన్నారు. ఆ భూముల్లో చాలా మంది రైతులకు నష్టపరిహారం సరిగ్గా అందలేదన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎల్లారం శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు భూముల వద్ద జరిగిన అక్రమ మైనింగ్‌ను డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించారు. అంతేకాకుండా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి అక్కడ జరుగుతున్న మైనింగ్‌ను బహిర్గతం చేశారు. ఈసందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఐటీసెజ్ కోసం సేకరించిన సిద్ధాపూర్ అసైన్డ్ ల్యాండ్‌లో పెద్ద ఎత్తున్న మైనింగ్ జరిగిందని, ఆ మైనింగ్‌తో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. అసైన్డ్ ల్యాండ్‌లో చాలా మంది రైతులకు సరైన నష్టపరిహారం అందలేదన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో ఆ రైతులందరికి నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తామన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే,ఎంపీపీ

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

కొడంగల్,జనవరి 7ప్రభాతవార్త రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి కలిశారు. ఆదివారం హైద్రాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని ఆయన స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి,కొడంగల్ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,కొడంగల్ మున్సిపల్ చేర్మేన్ జగదీశ్వర్‌రెడ్డిలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్‌రెడ్డికి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి సంభందించిన అంశాలను వారు సీఎం దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు.

కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

షాబాద్, జనవరి 7, ప్రభాతవార్త : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామా రావుకు నూతన సంవత్సరం పురష్కరించుకుని తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర లీగల్ సెల్ నాయకుడు పీసరి సతీష్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించినట్లు తెలి పారు.

గ్రామాలాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రాథమిక పాఠశాల భవనం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కొత్తూర్, జనవరి 7, ప్రభాతవార్త : ప్రతి గ్రామం అభివృద్ధిపరిచేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెద్ద ఎత్తున్న ప్రణాళిక మొదలు పెట్టిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.ఆదివారం కొత్తూర్ మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. శేరిగూడ భద్రయ్యపల్లిలో సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో చేపట్టిన మన ఊరు-మనబడి కార్యక్రమంలో రూ.25లతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనం ప్రారంభించారు. హెచ్ఎండీఏ నిధులు రూ.25లక్షలతో ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీలతసత్యనారాయణలతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... గ్రామాల అభివృద్ధి దేశానికి ఎంతో మూలమన్నారు. శేరిగూడ భద్రయ్యపల్లి గ్రామంలో మన ఊరు-మనబడి పథకం కింద రూ.25లక్షలతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని అదేవిధంగా 15వ ఆర్థిక సంఘం హెచ్ఎండిఏ నిధులతో రూ.25లక్షలతో ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించడం జరిగిందన్నారు.

గ్రామాభివృద్ధికి సర్పంచ్ అంబటి ప్రభాకర్

రూ.25లక్షల సొంత నిధులతో అభివృద్ధికి శ్రీకారం

గ్రామాభివృద్ధి కొరకై సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. రూ.45లక్షలు ప్రభుత్వ నిధులు రూ.25లక్షలు సర్పంచ్ అంబటి ప్రభాకర్ తన సొంత నిధులతో అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరి నాథ్‌రెడ్డి, ఎంపీడీవో శరత్‌చంద్రబాబు, దయానంద్‌గుప్తా, రవికుమార్‌గుప్తా, మోడీ దర్శన్, చిలకమర్రి నరసింహ, తేజేశ్వర్, గ్రామ వార్డు సభ్యులు, గ్రామపెద్దలు తదితరులు ఉన్నారు.

తుర్కపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

నలుగురికి తీవ్రగాయాలు

శామీర్‌పేట, జనవరి 7, ప్రభాతవార్త తుర్కపల్లి గ్రామ సమీపంలోని రాజీవ్‌రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. శనివారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. కారు-ఆర్టీసి బస్సు ఢీకొనటంతో కారులో ఉన్న నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీసుల కథనం ప్రకారం ఎంజిబిఎస్ హైదరాబాద్ నుంచి జగిత్యాల వెళ్తున్న ఆర్టీసి బస్సును ప్రెజ్ఞాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు అతివేగంగ అజాగ్రత్తగ వస్తూ డివైడర్‌ను ఢీకొని ఆ ఆర్టీసి బస్సును ఢీకొన్నట్లు తెలిపారు. దీంతో కారులో ఉన్న నలుగురికి తీవ్ర గాయాలు కావటంతో వెంటనే సమీపంలోని ఆర్‌విఎం హాస్పిటల్‌కు చికిత్సల నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు. తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వెంకటాపూర్‌లో శ్రీరామ అక్షింతల వితరణ

ఘట్‌కేసర్, జనవరి 7, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో ఆదివారం శ్రీరామ అక్షింతల వితరణ చేశారు. అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అయోధ్య రామయ్య మందిరంలో ప్రాణప్రతిష్ట సందర్భంగా ప్రతిఇంటికి పూజిత అక్షింతల వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి ఏనుగు సుదర్శణ్‌రెడ్డి విచ్చేసి గ్రామంలో అక్షింతల ఊరేగింపు వితరణలో

సంప్రదాయాలను కాపాడుకోవాలి

జీడిమెట్ల ఎస్సై హరీష్

జీడిమెట్ల, జనవరి 7, ప్రభాతవార్త : మన తెలుగు సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడం మన బాధ్యత అని జీడిమెట్ల ఎస్సై హరీష్ అన్నారు. ఆదివారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సుభాష్‌నగర్ డివిజన్ ఎస్.ఆర్.నాయక్ నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై హరీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోటీల్లో కాలనీ మహిళలు చురుగ్గా పాల్గొని రంగులతో కూడిన ముగ్గులను వేశారు. పోటీల్లో మొదటి బహుమతి ఎ.శిరీష్, ద్వితీయ బహుమంతి కె.జ్యోతి, తృతీయ బహుమతి ఎం.కీర్తి గెలుపొందారు. పూర్ణచందర్‌గుప్తా, గోపాల్‌రెడ్డి, బొబ్బా ప్రసాద్, సదానందచారి, వెంకటేశ్వరరావు, నాగశిరోమణి, సత్యనారాయణ, శ్రీనివాస్, కిరణ్, బాబి, సురేందర్‌రెడ్డి, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లిఖార్జున స్వామి కల్యాణం

మల్లిఖార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పోరేటర్ ముద్దం

బేగంపేట జనవరి 7,ప్రభాతవార్త: ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని అస్మత్‌పేట లో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మల్లిఖార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో కార్పోరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కళ్యాణంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముద్దం నర్సింహయాదవ్‌ను కమిటీ సభ్యులు గోపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రె జంగయ్య,మక్కల నర్సింగ రావు, కూతాడి దయానంద్,ఆనంద్ యాదవ్,బుర్రి యాదగిరి,గడ్డం కృష్ణ యాదవ్, కనకరాజ్ యాదవ్,పెంటయ్య పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటోన్మెంటు బోర్డు అభివృద్ధికి నిరంతరం కృషి

6వ వార్డు జీ.ఎల్.యాదవ్ నగర్‌లో పార్కు అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న రామకృష్ణ తదితరులు

కంటోన్మెంట్,జనవరి 7 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని బోర్డు నామినేటెడ్ సభ్యులు జె.రామకృష్ణ తెలిపారు. ఆదివారం 6వ వార్డులోని జీ.ఎల్.యాదవ్ నగర్ కాలనీ పార్కు స్థలం ప్రహారీగోడ నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్.కె. మాట్లాడుతూ పార్కు నిర్మాణంతో పాటు వాకింగ్ ట్రాక్, కమ్యూనిటీ హాల్, ఓపెన్ జిమ్, రోడ్డు వసతి వంతి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అదే విధంగా బోర్డు పరిధిలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులతో కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలో బీజెపిని గెలిపిస్తే కంటోన్మెంట్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బానుక నర్మధ మల్లికార్జున్, బాణాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరాటే విజేతలను అభినందన

ఒక్కినవ స్పోర్ట్స్‌ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే ఛాంపియన్‌షిప్ 2024లో నిర్వహించిన పోటీలను ఆయన నిర్వహించిన ప్రతిభకనబర్చిన విజేతలకు ప్రశంసపత్రాలు, మెడల్స్‌ను అందజేశారు.

వృద్ధుడు అదృశ్యం

కంటోన్మెంట్, జనవరి 7 ప్రభాతార్త: మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని గాంధీ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఓ వృద్ధుడు అదృశ్యమైయ్యాడు. ఇన్‌స్పెక్టర్ తిమ్మప్ప తెలిపిన కథనం ప్రకారం వెస్ట్ మారేడ్‌పల్లి సిద్ధి వినాయక టెంపుల్ సమీపం లోని గాంధీ కాలనీలో నివాసం ఉంటున్న ఎస్.బాల్‌రాజ్ 60, అనే వృద్ధుడు గత నెల 10వ తేదీన ఇంట్లో నుంచి బయటకు వెళ్ళాడు. ఎక్కడ వెతికిన అతని అచూకీ తెలియకపోవడంతో ఆయన కూతురు ఎస్.లక్ష్మి ఆదివారం మారేడ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ తిమ్మప్ప ఆధ్వర్యంలో ఎస్.లక్ష్మి నారాయణ దర్యాప్తు చేస్తున్నారు.

పనిచేస్తున్న ఇంట్లో పనిమనిషి చోరీ

బేగంపేట జనవరి 7,ప్రభాతవార్త : పనిచేస్తున్న ఇంట్లోనే చోరీకి పాల్పడిన పనిమనిషిపైన యజమాని పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటనపై బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది.పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బేగంపేటలోని ది విండర్స్ అపార్ట్‌మెంట్స్‌లో నివసించే కె.అవంతి ఇంట్లోని బీరువా లో నుంచి తరచూ నగదు మాయం అవుతుంది.దీంతో సీసీ పుటేజిని పరిశీలించారు. ఇంట్లో పనిచేస్తున్న మహిళ చోరీ చేసినట్లు వారు గుర్తించారు.అక్టోబరు 2022 నుంచి జనవరి 2023వరకు మొత్తం రూ 1.80లక్షలు చోరీ అయినట్లు యజమాని గుర్తించారు.చోరీ చేసిన పనిమనిషిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఆమె డబ్బు తిరిగి ఇస్తానంటూ అందరి సమక్షంలో ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ ఎన్ని రోజులైనా చెల్లించకపోవడంతో యజమాని అవంతి పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయానికి వెళ్లిన యువతి అదృశ్యం

బేగంపేట జనవరి 7,ప్రభాతవార్త : ఇంటి నుంచి ఆలయానికి వెళ్లి వస్తానంటూ బయటకు వెళ్లిన యువతి తిరిగి ఇంటికి చేరక పోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు యువతి ఆచూకి కోసం బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బేగంపేట మయూరి మార్గ్‌కు చెందిన బి.స్వరూపకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.వీరిలో పెద్ద కుమార్తె రంజని ప్రియ(23) కొంత కాలంగా టెలీకాలర్ గా పనిచేసి అనారోగ్యం కారణంగా పని మానేసి ఇంట్లోనే ఉంటుంది.ఈ నెల 5వ తేదీన రాత్రి గుడికి వెళ్లి వస్తానంటూ ఇంటి నుంచి బయటకు వచ్చిన రంజని ప్రియ తిరిగి ఇంటికి వెళ్లలేదు.దీంతో ఆమె ఆచూకి కోసం తమకు తెల్సిన అన్ని ప్రాంతాల్లో గాలించిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసారు.ఇటీవల కాలంలో ఒక వ్యక్తితో రంజని ప్రియ తరచూ మాట్లాడుతుండేదని,ఫిర్యాదులో పేర్కొన్నారు. అతనిపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం మత్తులో ట్రాఫిక్ పోలీసులపై యువకుల దాడి

బేగంపేట జనవరి 7,ప్రభాతవార్త : మద్యం మత్తులో ఇద్దరు యువకులు ట్రాఫిక్ పోలీసులపై దాడికి పాల్పడిన సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం. బేగంపేట ట్రాఫిక్ సబ్ ఇన్స్‌పెక్టర్ మధుబాబు, ఇతర సిబ్బంది శుక్రవారం రాత్రి గం 11ల నుంచి అర్ధరాత్రి గం 2ల వరకు బేగంపేట షాపర్స్ స్టాప్ వద్ద డ్రంక అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.ఈ సమయంలో తలపూడి చరణ్‌కుమార్, సాయికిరణ్ అనే ఇద్దరు యువకులు మద్యం మత్తులో ద్విచక్ర వాహనంపై అటుగా వచ్చారు.వారిని ఆపిన ట్రాఫిక్ పోలీసులు బ్రీత్ ఎన్‌లైజర్ పరిక్ష నిర్వహించారు.వాహనం నడుపుతున్న చరణ్‌కుమార్‌కు 110 రీడింగ్ వచ్చింది.దీంతో వారిని పక్కకు నిలిపి ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ భూషన్ రావు ఈ ఛలానా వేస్తుండగా చరణ్ కుమార్ పరుష పదజాలంతో భూషన్ రావును దూషించాడు.అంతటితో ఆగకుండా కింద చెత్త కుప్పలో పడవేసి ఛాతిపైన కొట్టాడు. ఈ ఘటనలో ఛలానాలు వేసేందుకు ఉపయోగించే ట్యాబ్ పాడైపోయింది.భూషణ్ రావు చొక్కా చిరిగి పోయింది.నిందితులు అక్కడే కూర్చొని రాకపోకలకు ఆటంకం కలిగించారు. అక్కడే ఉన్న ఇతర సిబ్బంది అప్రమత్తమై బేగంపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ట్రాఫిక్ ఎస్సై మధుబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కంటోన్మెంట్ ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు

మెరుగుపర్చాల్సిన బాధ్యత బోర్డుపై ఉంది

వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్ బాబు

కంటోన్మెంట్,జనవరి 7 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నివాసం ఉంటున్న ప్రజలకు కనీస అవసరాలు తీర్చాల్సిన బాధ్యత బోర్డు పై ఉంటుందని వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్ బాబు తెలిపారు. కంటోన్మెంట్ వికాస్ మంచ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రజలు వినియోగిస్తున్న భూగర్భ జలాల బోర్ మోటర్లకు మీటర్లు బిగించి డబ్బులు వసూల్ చేయడంపై జూమ్ మీటింగ్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రజలకు బోరు మోటర్లకు మీటర్లు పెట్టాలన్న ప్రతిపాధనను తీవ్రంగా ఖండించారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసీలో విలీనం చేయాలని ప్రజలు ఏక గ్రీవంగా తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభుగుప్త, ఇటుక గోపీ మాదిగ, ఫసీ, అశోక్ కుమార్, అరుణ్ యాదవ్, నర్సింగ్ రావ్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

సన్మానాలు కాదు.. సమస్యలు చెప్పండి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఎమ్మెల్యే బిఎల్ఆర్‌ను సన్మానిస్తున్న గొల్లముత్యాలు బావి ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

నాచారం, జనవరి 7 ప్రభాతవార్త: సన్మానాలు కాదు తనకు సమస్యలు చెప్పి వాటిని పరిష్కరించుకునే విదంగా వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. ఇటీవల భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించిన ఉప్పల్ ఎమ్మెల్యే బీఎల్ఆర్‌ను నాచారం గొల్ల ముత్యాలు బావి ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఆదివారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి భారి గజమాలతో ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ వారు తమ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్య, లైబ్రరీ బిల్డింగ్‌ను, కమ్యూనిటీహాల్ నిర్మాణం, స్ట్రీట్ లైట్ల ఏర్పాటు చేయించాలని కోరారు. దీంతో పాటు స్థానికంగా గంజాయి సేవించే యువకులు ఎక్కడి నుంచో ఇక్కడికి వచ్చి గంజాయి సేవిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని పోలీసుల ద్వార ఈ సమస్యను పరిష్కరించేలా చూడాలని ఎమ్మేల్యేను వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఇ.నర్సింహ్మ యాదవ్, ప్రధాన కార్యదర్శి వై.విఠల్ యాదవ్, కోషాధికారి కైలాష్ కళ్యాణ్‌తో పాటు గౌరవ అధ్యక్షులు ఇ.మల్లేష్ యాదవ్, ఛీఫ్ సలహాదారులు వి.వెంకటేష్, ,ఉపాధ్యక్షులు ఆర్.బిక్షపతి యాదవ్ నాయకులు మేకల ముత్యం రెడ్డి, దేవుల పల్లి యాదగిరి, రామచందర్, కట్టబుచ్చన్న గౌడ్, రామకృష్ణ, అషు, అంజి, దామోదర్ రెడ్డి, శ్రావణ్ కుమార్, సాయిజన్ శేఖర్, బాలయ్యతదితరులు పాల్గొన్నారు.

గాయకుడు పిఎన్.వెంకటేశ్వర్‌రావుకు 'హిందీ మెలోడి కింగ్' అవార్డు

చిక్కడపల్లి, జనవరి 7 ప్రభాతవార్త: తన గళమాధుర్యంతో అందరి నుంచి ప్రశంసలు అందుకుంటున్న గాయకులు పిఎన్.వెంకటేశ్వర్‌రావు అని రాష్ట్ర పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్ అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ఆర్ఆర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిఎన్.వెంకటేశ్వరరావుచే హిందీ పాటల పూదోట కార్యక్రమం ప్రేక్షక హృదయాలను ఎంతో ఆకట్టుకుంది. గత 20 సంవత్సరాల నుంచి హిందీ పాటల అలనాటి గాయకుల మేటి గీతాలతో పిఎన్.వెంకటేశ్వర్ వారి గళ మాధుర్యంతో ప్రేక్షక హృదయాలను అలరించారు.

సాంకేతిక కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుల డిమాండ్లను అమలు చేయాలి

సంతోష్‌కుమార్ డిమాండ్

సైఫాబాద్, జనవరి 7 ప్రభాతవార్త: రాష్ట్రంలోని వందలాది సాంకేతిక కళాశాలలో పనిచేస్తున్న వేలాది మంది ఉపాధ్యాయుల డిమాండ్లను యాజమాన్యాలను తక్షణమే అమలు చేయాలని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్కూల్స్, టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అయినేని సంతోష్‌కుమార్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో కళాశాలల యాజమాన్యలపై పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన అసోసియేషన్ నూతన సంవత్సరం డైరీ-2024, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులకు వేతనాలు నెలవారిగా అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, జీతాలు అకౌంట్లలో వేసి తిరిగి తీసుకునే యాజమాన్యాలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇఎస్ఐ, పి

క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న సంతోష్‌కుమార్

ఎఫ్ సౌకర్యం కల్పించాలని, గ్రూప్ యాక్సిడెంట్ పాలసీని అమలు చేయాలని, మహిళా అధ్యాపకులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని , గ్రాడ్యూటి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు డి.శ్రీనివాస్, బి.అనంతరామ్, రాజుగుప్తా, రమేష్ కరుణాకర్‌రెడ్డి, రవి, శ్యామ్‌సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సాహిత్యవేత్తలు, రచయితలకు పూర్తి సహకారమందిస్తా

తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్

తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌కు ఘనంగా సన్మానం చేస్తున్న పకాష్‌రెడ్డి, భాగయ్య, బడేసాబ్, దైవజ్ఞశర్మ, రాఘవేంద్రాచార్యులు

రవీంద్రభారతి, జనవరి 7 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో కవులు, రచయితలు, సాహిత్యవేత్తలు ఎప్పుడు ఏవిధమైన అవసరమున్నా తనవద్దకొస్తే ప్రభుత్వపరంగానైనా లేకపోతే స్వయంగా కూడా సంపూర్ణ సహాయసహకారాలు అందిస్తానని తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ హామీనిచ్చారు. రాజ్యాంగపదవైన శాసనసభాపతిగా మొత్తం 119మంది శాసనసభ్యులు ఏకగ్రీవంగా తనను ఎంపికచేసి ఈ పదవిలో కూర్చోబెట్టినందుకు పూర్తిగా న్యాయం చేస్తానని, మంచి సభాపతిగా నిలిచిపోయేటట్టు కృషిచేస్తానని స్పష్టం చేశారు. ప్రముఖ సాంస్కృతిక, సాహిత్య సంస్థలు పెద్దయెత్తున తనకు మొట్టమొదటి సాన్మానం చేసినందుకు ఆనందాన్ని వ్యక్తపరుస్తూ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, గోల్కొండ సాహితీ కళాసమితి, అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక, తెలుగుభాష చైతన్య సమితి, లక్ష్యసాధన ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో కవిసమ్మేళనం, సాహిత్య చర్చావేదికలతోపాటు ఇటీవల తెలంగాణ శాసనసభకు సభాధిపతిగా ఏకగ్రీవంగా నియమితులైన గడ్డం ప్రసాద్ కుమార్‌కు సాహిత్య సాంస్కృతిక సంస్థల సన్మానసభ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, విశిష్ట అతిథులు దైవజ్ఞశర్మ, సంస్థల అధిపతులు డా. అర్ధచంద్ర ప్రకాష్‌రెడ్డి, ప్రొఫెసర్ భాగయ్య, బి.రాఘవేంద్రాచార్యులు, పి.బడేసాబ్, ప్రజ్ఞారాజు తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనం చేసి కార్యక్రమాలను ప్రారంభించినాంతరం సాహిత్య సాంస్కృతిక సంస్థల అధిపతులు బడుగు బలహీనవర్గాల నుండి తెలంగాణ శాసనసభాపతిగా నియమితులైన గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఘనంగా సన్మానించి ఆయన ప్రతిభను కొనియాడారు. సభకుముందు కవిసమ్మేళనం, సభానంతరం పి.బడేసాబ్ సభాసమన్వయంలో డా. అర్ధచంద్ర ప్రకాష్‌రెడ్డి సభాధ్యక్షతన జరిగిన తెలుగు లిపిలో రాదగిన మార్పులు అనే అంశంపై మొదటి సమావేశం; గంట మనోహర్‌రెడ్డి సమన్వయంలో బి.పి.నర్సింహులుగుప్త సభాధ్యక్షతన ద్వితీయ సమావేశం ఎంతో ఆసక్తికరం అర్ధవంతంగా సాగి ఆహుతులను ఆకట్టుకొని ఆలోచింపజేశాయి.

పెరికలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనం: ప్రొ.కోదండరాం

తార్నాక, జనవరి 7 ప్రభాతవార్త: పెరికలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం పేర్కొన్నారు. పెరిక ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ సొసైటీ (పెప్సీ) ఆద్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కేలండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పెప్సీ ఒక సంఘంగా ఏర్పడి తమ హక్కులను సాధించుకునే దిశగా కృషి చేస్తున్నందుకు అభినందించారు. తెలంగాణ ఉద్యమంలో పెరికకులస్థులు ముఖ్యపాత్ర పోషించారని కొనియాడారు. పెప్సీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డా. సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ జనుము పండించి దానితో ధాన్యం రవాణా బోరెలు, గోనే పట్టాలు, ధాన్యం సంచుల తయారీ చేసిన కులవృద్ధి అంతరించిపోయినందున జౌళిపరిశ్రమ ఏర్పాటులో భాగస్వామం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. బలహీన వర్గాలల్లో అత్యంత వెనకబడిన పెరికల అభివృద్ధి కోసం పెరిక కుల ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ

పెరిక సంఘం నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రొ.కోదండరాం

కార్యక్రమంలో పెప్సీ ప్రధాన కార్యదర్శి తిప్పని సిద్దులు, సలహాదారులు చింతం లక్ష్మినారాయణ, కోషాదికారి సతీష్‌కుమార్, జిల్లాల అధ్యక్షులు రాధా కృష్ణ, వెంటయ్య, డా. బండి శ్రీకాంత్, నాయకులు డా. సీహెచ్.రాజు, శ్రీరాం వీరయ్య, నరహరి, నాగేశ్వర్ రావు తధితరులు పాల్గొన్నారు.

ఓల్డ్ వాసవి నగర్‌లో శ్రీరాముడి అక్షింతలు వితరణ చేస్తున్న తేలుకుంట సతీష్‌గుప్త తదితరులు

శ్రీరాముడి అక్షింతలు ప్రతి ఇంట్లో చేరితే శుభం కలుగుతుంది : తేలకుంట

కంటోన్మెంట్,జనవరి 7 ప్రభాతవార్త: అయోధ్య రామ మందిరం దేశ ప్రజల స్ఫూర్తి కేంద్రమని, అందు వల్ల శ్రీరాముడి అక్షింతలు ప్రతి ఇంట్లో చేరాలని సమాజిక కార్యకర్త, వాసవి నగర్ కాలనీ నేత తేలుకుంట సతీష్‌గుప్త తెలిపారు. అదివారం కంటోన్మెంట్ 5వ వార్డు ఓల్డ్ వాసవి నగర్‌లో గడపగడపకు అయోధ్య శ్రీరాముడి అక్షింతలు అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం వేద పండితులు హేమంత్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వాసవి నగర్ కాలనీ ప్రతినిధులు మణిగండ్ల శ్రీనివాస్, బాలక్రిష్ణ, అజయ్, గంప సాయిప్రసాద్, ప్రొద్దుటూరి రాఖేశ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు శ్రీరాముల వారి అక్షింతలు

గడపగడపకు శ్రీరాముల వారి అక్షింతలను పంపిణీ చేస్తున్న సీనియర్ బిజేపి నాయకులు కంజర్ల సదాశివయాదవ్

యూసుఫ్‌గూడ, జనవరి 7, ప్రభాతవార్త : అయోధ్య రామమందిరం నుంచి వచ్చిన శ్రీరాముల వారి అక్షింతలను గడపగడపకు సనత్‌నగర్‌లోని శివాజి నగర్ ఎస్ఆర్టీ కాలనీలో అశ్విని వంశీ కృష్ణ ఆధ్వర్యంలో సీనియర్ బిజేపి నాయకులు కంజర్ల సదాశివ యాదవ్ పాల్గొని అందజేశారు. బ్యాండు మేళాలతో భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా వెళ్ళి అక్షింతలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆకుల మహేష్, క్రాంతి కుమార్, మూల రవిందర్, శ్రీనువాస్ రెడ్డి, సుమన్‌కుమార్, కుషల్ కుమార్, అనురాధ, సురేందర్, మురళి పాల్గొన్నారు.

పురస్కారాలు ప్రదానం

నాంపల్లి, జనవరి 7 ప్రభాతవార్త : ఉభయ తెలుగురాష్ట్రాలలో తెలుగుభాష, సాహిత్యాలకు అందిస్తున్న విశేషసేవలకు గుర్తింపుగా తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డికి, ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్యలకు పూర్ణకుంభ తెలుగు వెలుగు పురస్కారాలు లభించాయి. డా. గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన గల ఆంధ్ర సారస్వత పరిషత్తు, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో 5, 6, 7 తేదీల్లో అంగరంగ వైభవంగా జరుగుతున్న రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభల వేదికపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్, పద్మభూషణ్ డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, చైతన్య రాజు, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ తదితరులతో కలిసి డా. జుర్రు చెన్నయ్యను సత్కరించారు.

కులవృత్తిదారులకు కేంద్ర పథకాలను

సద్వినియోగం చేసుకోవాలి: పిట్ల నాగేశ్

కంటోన్మెంట్, జనవరి 7 ప్రభాతవార్త: ప్రధాన మంత్రి విశ్వకర్మ కౌషల్ సమ్మాన్ యువజన పథకం ద్వారా కుల వృత్తిదారులకు కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిట్ల నాగేశ్ ముదిరాజ్‌లు తెలిపారు. ఆదివారం మారేడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నాగేశ్ మాట్లాడుతూ వడ్రంగి, కమ్మరి, స్వర్ణకారులు, కుమ్మరి, శిల్పి, శర్మకారులు, చెప్పులు కుట్టే వారు, నాయిబ్రాహ్మణులు, ధర్జీలు, పూల అల్లికలు,తాళం చెవిలు తయారు చేసే వంటి వివిధ కులవృత్తులపై ఆధారపడే వారికి 15 రోజుల పాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి ప్రశంస పత్రాలు అందజేయడంతో పాటు అర్హులైన లబ్ధిదారులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. అర్హులైన లబ్ధిదారులు, ఆసక్తి గల కులవృత్తి దారులు సి.ఎస్.సి కేంద్రంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పిట్ల నాగేశ్ తెలిపారు.

ఆరు గ్యారంటీల ప్రజాభిమానం పొందాలి

సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా సూచన

సైఫాబాద్, జనవరి 7 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అర్హులైన పేదలకు అందించి, ప్రజల మన్నలను పొందాలని సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌పిఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం చెప్పారు. గత ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కారించకుండా ఓట్లెద్దు పోకడలతో నిరంకుశ పాలన కొనసాగించిందని ఆయన ఆరోపించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసున్న మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలతో పేదల స్థితిగతులు మారతాయని అశాభావం వ్యక్తం చేశారు. ఈ పథకాల అమలులో ఏలాంటి పైరవీలకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా అందించాలని, బ్రోకర్ల ప్రమేయం ఉండరాదని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపట్టే కార్యక్రమాలకు తమ పార్టీ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఎర్ర రాజేష్, ఆర్.ఝాన్సీ, బి.సుజాత, బి.భాను ప్రసాద్, ఆర్.రాంచందర్, సంధ్యరాణి, నాగేంద్రమ్మ తదితరులు

జడ్పీ చైర్ పర్సన్ సునీత రెడ్డిపై.... దుష్ప్రచారం బీఆర్ఎస్ పనే

కాంగ్రెస్‌పార్టీ నాయకుడు ఆలంపల్లి శ్రీనివాస్

బంట్వారం,జనవరి 07 (ప్రభాతవార్త) : వికారాబాద్ జిల్లా జెడ్పి చైర్ పర్సన్ సునీత రెడ్డి గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రచారం చేశారని సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణల దుష్ప్రచారాలు బీఆర్ఎస్ పనేనని, ఇది పూర్తిగా మాజీ ఎమ్మెల్యే ఆనంద్ చేస్తున్న కుట్రపూరితమైన ప్రచారమని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆలంపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జడ్పీ చైర్పర్సన్ గత ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆనంద్‌ను, తాండూర్ ఎమ్మేల్యే రోహిత్ రెడ్డిలన ు తామె ఓడించామని, మాతో పెట్టుకుంటే ఇలాంటి గతే పడుతుందని అన్నట్లు సోషల్ మీడియాలో వచ్చిన వాటిలో నిజం లేదన్నారు. వైరల్ అవుతున్న వార్తలన్ని బీఆర్ ఎతస్ నాయకులు చేస్తున్నా సృష్టి మాత్రమేనన్నారు. మర్పల్లి మండలంలో శనివారం జరిగిన ఓ కార్యక్రమానికి చైర్పర్సన్ సునీత రెడ్డి హాజరై వెళ్తుండగా, గతంలో బీఆర్ఎస్ పార్టీలో పని చేసిన నాయకులని, వారిని పలకరించి వెళ్లేందుకు వెళారన్నారు. ఈ నేపథంలోని ఇప్పుడు కాంగ్రెస్ నాయకుల ను మర్యాదపూర్వకంగా కలవడంలో తప్పు లేదు కదా అని ఆయన ప్రశ్నించారు. గతంలో ఆనంద్ పార్టీలో పనిచేస్తున్న కార్యకర్తలను సైతం పట్టించుకోకుండా సొంత డబ్బా కొట్టుకుంటూ తిరిగేవాడని ఎద్దేవ చేశారు. ఆనాడు ఆనంద్ కు కార్యకర్తలు ఎవరు కనిపించలేదని, ఆయిన కార్యకర్తల బాగోగులు ఏనాడు పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. ఈ విధానమే ఆనంద్ ఓటమికి కారణమైంది తప్ప మరి ఏమి కాదని ఎద్దేవా చేశారు. ఓ మంచి నాయకులు కార్యకర్తలన ు సొంత బిడ్డల్లాగా చూసుకుంటారు తప్ప, నిరంకుశంగా చూడరని ఈ విషయాన్ని ఆనంద్ గుర్తిస్తే బాగుంటుందని హితవు పలికారు. జడ్పీ చైర్పర్సన్ ఈనాడైన, ఏనాడైనా ఆమె చైర్మన్ హోదలో పార్టీలకతీతంగా ప్రతి నాయకులన ు కార్యకర్తల ను సొంత వారిగానే చూస్తుందని ఈ విషయం గ్రహిస్తె బాగుంటుందన్నారు. చైర్ పర్సన్ పై లేని పోని ఆరోపనలు చేయడం, చేయించడం బీఆర్ఎస్ అద్యక్షుడి దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు.

పండుగుల సాయన్న విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి

పర్షమోని బాబు ముదిరాజ్

పరిగి,జనవరి 7 (ప్రభాతవార్త) : పండుగుల సాయన్న విగ్రహా విష్కరణను విజయవంతం చేయాలని పరిగి నియోజకవర్గ ముదిరాజ్ యువత అధ్యక్షుడు పర్షమోని బాబు ముదిరాజ్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి 10వ తేదీన ఉదయం 11 గంటలకు పరిగి నియోజకర్గం లోని కుల కచర్ల మండలం ఇప్పాయిపల్లిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగుల సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చల భారత ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి విగ్రహధాత కాసాని వీరేష్ ముదిరాజ్ హాజరు కానున్నారు. వివిధ పార్టీల ముఖ్య ప్రజా ప్రతినిధులు నాయకులు సంఘం పెద్దలు తదితరులు హాజరవుతున్నారు. కావున పరిగి నియోజవర్గంలో ప్రతి గ్రామం నుంచి ముదిరాజ్‌లు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మ్యాథ్స్ చాంపియన్ షిప్ పోటీల్లో మ్యాథ్స్ పైరేట్స్ జట్టు విజయం

విజేతజట్టుకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కీసరా, జనవరి 7, ప్రభాతవార్త మ్యాథ్స్ చాంపియన్ షిప్ పోటీలు ఆదివారం హట్టహాసంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెరినిట్ మోడల్ హైస్కూల్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీ నోముల జంగిరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పోటీలు విద్యార్థులలో అంతర్గతంగా నిమిడికృతమై ఉన్నటువంటి జ్ఞానాన్ని వెలికితీసి వారిలో నూతన ఉత్తేజం కలుగ జేస్తాయన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన ఉపేంద్రరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమం నిర్వా హకులు ఉపేంద్రరెడ్డి మాట్లాడుతూ ఐపిల్ క్రికెట్ మాదిరిగా విద్యా ర్థులను 8 జట్లుగా విభజించి రోజుకు రెండు పోటీలుగా మొత్తం 18 రోజులు, 64పోటీలు అనగా డిసెంబర్ 16వ తేదీ నుంచి జనవరి 5వ తేదీవరకు జరిగాయని తెలియజేశారు. ఈ మ్యాథ్స్ పోటీలు అన్ని ఉత్సాహంగా హోరాహోరీగా జరిగాయని ఫైనల్ మ్యాచ్లో మ్యాథ్స్ డిఫెండర్స్ జట్లుపై మ్యాథ్స్ పైరేట్స్ జట్టు అత్యున్నత ప్రతిభను కనబర్చి విజేతగా నిలిచి మ్యాథ్స్ చాంపియన్ షిప్‌ట్రోఫీని అందుకున్నారు. బహుమతి ప్రధాన ఉత్సవంలో విశేషమైన నైపుణ్యం చూపిన విద్యార్థులను పాఠశాల ముఖ్యకార్యదర్శి శ్రీమంతి నోముల వసంత అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభించిన మర్రి నిరంజన్ రెడ్డి

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నిరంజన్ రెడ్డి

ఆదిభట్ల జనవరి7,ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మంచాల మండలం కేంద్రంగా సూపర్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటటీ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. సూపర్ స్టార్ యూత్ నిర్వహించిన ఈ పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మర్రి నిరంజన్‌రెడ్డికి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దారుడ్యానికి దోహదపడుతుందని ఆటలో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో కలిసిమెలిసి ఉండాలని జిల్లా,రాష్ట్ర స్థాయి లెవెల్‌లో ప్రతి ఒక్కరూ తమ ప్రతిభ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కమలాకర్ రెడ్డి,అభిషేక్ రెడ్డి,శ్రీనివాసులు, ఆర్గనైజర్లు వినయ్,మహేష్,మహేందర్, రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

ఆసరా కోసం అవస్థలు..!

మాగోడు వినండి .. వేదన తీర్చండి

ఎమ్మెల్యేకు మొరపెట్టుకుంటున్న గిరిజన మహిళలు

ఆసరా పింఛన్ల కోసం సర్వీస్ ఆటోలో వెళ్తున్న గిరిజన వృద్ధులు, మహిళలు

నందిగామ, జనవరి 7, ప్రభాతవార్త ప్రతినెల ఆసరా పింఛన్లకోసం 15కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుంది. ఇల్లు ఇడుపు పిల్ల జెల్లా గొడ్డు గోదా వదిలి 15 కిలోమీటర్లు దూరంలో ఉన్న మజీదు మామిడిపల్లికి వెళ్లి ఆసరా పింఛన్లు తెచ్చుకుంటూ నరకం చూస్తున్నాము. మా మొరాలకించి మాకు అందుబాటులో ఆసరా పింఛన్లు ఇప్పించండని నందిగామ మండలం చాకలి గుట్ట తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 12 మంది గిరిజన వృద్ధులు, మహిళలు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు మొరపెట్టుకున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్తగా ఆసరా పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకున్నామని అధికారులు చేసిన మిస్టేక్ వల్ల తప్పిదం జరిగి ఇబ్బందులు పడాల్సి వస్తుందని లబ్ధిదారులు ఆదివారం ప్రభాతవార్తకు గోడువినిపించారు. ప్రతి నెల తలో 100 రూపాయలు జమ చేసి సర్వీస్ ఆటోను కిరాయికి మాట్లాడుకొని కారోబార్ సహాయంతో మజీద్ మామిడిపల్లి వెళ్తూ పింఛన్లు తెచ్చుకుంటున్నామని బోరుమన్నారు. సార్ మా ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని మాకు అందుబాటులో ఆసరా పింఛన్లు ఇప్పించేలా చొరవ చూపాలని ఎమ్మెల్యేను కోరుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ కానుకల పంపిణీ దృశ్యం

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్రిస్మస్ కానుకల పంపిణీ

మొయినాబాద్, జనవరి 7 ప్రభాతవార్త: మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ కానుకలను ఆదివారం పంపిణీ చేశారు. మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు ఈ కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చేవెళ్ల కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి భీమ్ భరత్, టిపిసిసి సభ్యుడు షాబాద్ దర్శన్, టిపిసిసి అధికార ప్రతినిధి గౌరీ సతీష్ మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాల వల్ల క్రిస్మస్ కానుకలు ఆలస్యంగా ఇవ్వడం జరిగిందని అన్నారు. మండల పరిధిలోని క్రైస్తవ సోదర, సోదరీమణులకు వారంతా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అన్ని విధాలుగా తోడుంటూ, ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి ఒక్క పథకాన్ని మండల ప్రజలకు అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మిలి మాణయ్య, పిఏసిఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, ఎంపిటిసి రామ్‌రెడ్డి, జిల్లా నాయకులు మాజీ ఎంపిటిసి, మాజీ సర్పంచ్‌లు బి.సత్యనారాయణ, మల్లేష్, వాసుదేవ్, రాములు, మాజీ ఎంపిటిసి యాదయ్య, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యాబోధన చేయాలి

వార్షికోత్సవంలో ఎమ్మెల్యే , మాజీ ఎమ్మెల్యే

హిప్పో క్యాంపస్లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే వీరపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

నందిగామ, జనవరి 07,ప్రభాతవార్త: శాస్త్ర సాంకేతిక రంగాలలో రాకెట్‌లా దూసుకెళ్తున్న నేటి ఆధునిక సమాజంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిలు సూచించారు. ఆదివారం నందిగామ మండలం రంగాపూర్‌లో ఉన్న హిప్పో క్యాంప్‌వార్షికోత్సవ వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. గతంలో నాట్కో ట్రస్టు ద్వారా ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు ఫీజులో రాయితీ కల్పించారని ఈ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారని వారు గుర్తు చేశారు. పారిశ్రామిక ప్రాంతం అయినందువల్ల కార్మికుల, రైతుల జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించే విధంగా చొరవ చూపాలని హిప్పో క్యాంపస్ యాజమాన్యాన్ని కోరారు. అంతుకు ముందు వార్షికోత్సవ ప్రారంభోత్సవ సమయంలో వారు జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈవేడుకల్లో హెచ్ఎస్ ఎం చైర్మన్ లలితరెడ్డి, హెచ్ఎస్ఆర్ కకస్పాండెంట్ పూజ రాంచందని ప్రిన్సిపల్ వెంకటేశ్వర్ నందిగామ వైస్ ఎంపిపి మంజుల తులసిరాం ప్రముఖ పారిశ్రామిక వేత్త జెండాగూడం గోవర్ధన్‌గౌడ్, రంగాపూర్ సర్పంచ్ ఏనుగొండ రమేష్‌గౌడ్, మేకగూడ సర్పంచ్ పాండురంగారెడ్డి, ఎంపిటిసిలు కొమ్ముకృష్ణ, దేవల్లేకుమార్ గౌడ్ కొత్తూరు కౌన్సిలర్ వీరేందర్‌గౌడ్ ఎన్శ్రీనివాస్, పాతులా వంత్‌శ్రీను నాయక్ రూప్‌సింగ్ బుగ్గశ్రవణ్ చిలుక మారి నరసింహులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా కల్చరల్ అకాడమిక్ స్పోర్ట్స్ కార్యక్రమం

యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

మేడ్చల్, జనవరి 7. ప్రభాతవార్త ః యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, సేవా బస్తీలలోని విద్యార్థులకు మేడ్చల్ మండలంలోని కండ్లకోయలో గల సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో చిగురు పేరుతో కల్చరల్ అకాడమిక్ స్పోర్ట్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యూత్ ఫర్ సేవా హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో సుమారు 3200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి వివిధ సాఫ్ట్‌వేర్ కంపనీలు, కళాశాలల నుండి యూత్ ఫర్ సేవా రెగ్యులర్ వాలంటీర్లు పలు రకాల క్రీడా పోటీలు నిర్వహించారు. యువతలో సేవా భావాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని నిర్వహకులు ఈ సందర్భంగా తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా యూత్ ఫర్ సేవా తమ వాలంటీర్స్‌కు శిక్షణ అందించి 108 సేవా కేంద్రాల్లో విద్యార్థులకు చిగురు కార్యక్రమాన్ని చేపడుతున్నదని తెలిపారు. టాలెంట్ ఉండి ప్రదర్శించలేని విద్యార్థులకు చిగురు కార్యక్రమం ఓ వేధికగా అవకాశం కల్పిస్తున్నదని పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను సీఎంఆర్ కళాశాల ప్రిన్సిపల్ నారాయణ బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులకు సహపంక్తి భోజనాలు నిర్వహించారు.

ఎమ్మెల్యేను కలిసిన తెలంగాణ ఉద్యమాకారులు

యాచారం జనవరి7,ప్రభాతవార్త : తెలంగాణ ఉద్యమంలో క్రియశీలక పాత్ర పోషించిన ఇబ్రహీంపట్నం తెలంగాణ జేఏసి నాయకులు ఆదివారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి వారి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సానూకులంగా స్పందించారని ఉద్యమకారులను గుర్తించి వారికి అభయ హస్తాం స్కీమ్‌లో 250 గజముల ప్లాటు ఇస్తానని హామీ ఇవ్వడం సంతోషం దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసి కో కన్వీనర్లు రవీందర్ గుప్తా,మహ్మద్ గౌస్,మంచాల జేఏసి చైర్మన్ లలాగారి జంగయ్య,మండల జెఏసి కో కన్వీనర్ కలకొండ అంజయ్య,కుర్మీద జెఏసి చైర్మన్ మహమ్మద్ అబ్జుల్ ముజీబ్,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న తెలంగాణ ఉద్యమకారులు

మేడ్చల్‌లో నిర్వహించిన అక్షింతల కలషాల ఊరేగింపు నిర్వహిస్తున్న ప్రజలు

అయోధ్య రామ మందిర అక్షింతల వితరణ

మేడ్చల్, జనవరి 7, ప్రభాతవార్త ః అయోధ్య రామతీర్థ క్షేత్ర అక్షింతల కలషాల ఊరేగింపు మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలల్లో ఆదివారం నిర్వహించి అనంతరం ఇంటింటి అక్షింతల వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అయోధ్య రామతీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో మేడ్చల్‌లోని రాఘవేందర్ నగర్ కాలనీలో చేపట్టిన ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఉమా నాగరాజు, స్థానికులు రాంచందర్, బాపురెడ్డి, శ్రీనివాస్ గుప్త, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని గేటెడ్ కమ్యూనిటీలో నిర్వహించిన కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సరస్వతి మోహన్‌రెడ్డి, స్థానికులు మహేష్, లడ్డు, సుధాకర్‌రెడ్డి, ప్రసాద్, రవికాంత్, అనంద్, స్వరూప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండలంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య

జిల్లెడు చౌదరిగూడ, జనవరి 07,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంతర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బీజెపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చేగిరెడ్డిఘనాపూర్, చింతకుంట తాండాలలో నిర్వహించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామ ప్రజల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు క్షున్నంగ తెలియపరచాల్సిన భాద్యత ప్రతి బిజెపి కార్యకర్యపై ఉందని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివమౌలి, డాక్టర్ అమృతా జోసప్, ప్రభులింగం, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి, ఎపిజివిబి బ్యాంకు మెనెజర్ సుధీర్‌కువమార్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతలకు ప్రజలు బ్రహ్మరథం

అయోధ్య రాముడి అక్షింతలతో శోభయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

కొడంగల్,జనవరి 7ప్రభాతవార్త అయోధ్యలో రామమందిర నిర్మాణంతో ప్రారంబోత్సవానికి సిద్దమవుతున్న తరుణంలోశ్రీరామజన్మభూమి తీర్ద ట్రస్టు అద్వర్యంలో అయోధ్యలో పూజిత అక్షింతలను గ్రామ గ్రామానికి పంపిస్తున్నారు. రాములోరి పూజిత అక్షింతలను ఆదివారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాములోరి పూజిత అక్షింతలను ప్రజలు ఎంతో భక్తిశ్రద్దలతో హరతులు పట్టి శోభయాత్ర నిర్వహించారు. అయోధ్యలో రామయ్య పూజలు అందుకున్న అక్షింతలు తమ పట్టణానికి రావడంతో భక్తులు అయోధ్యకు వెళ్ళివచ్చినంత అనందంగా భావిస్తూ వాటిని తలపై పెట్టకొని స్దానిక అభయాంజనేయస్వామి ఆలయం నుంచి ప్రధాన రహదారి గుండా శోభయాత్రలో శ్రీరామనామస్మరణతో శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు. శ్రీరామజన్మభూమి తీర్ద ట్రస్టు అద్వర్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల నాయకులు,ప్రజలు భక్తిభావాన్ని చాటుకున్నారు. అనంతరం అక్కడే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో హిందువాహిని సభ్యులు పట్టణ ప్రముఖులు,ప్రజలు పాల్గొన్నారు.

నూతన గ్రామపంచాయతీని ప్రారంభించిన సర్పంచ్

గ్రామపంచాయతీని ప్రారంభిస్తున్న దృశ్యం

కొత్తూర్, జనవరి 7, ప్రభాతవార్త : నూతన గ్రామపంచాయతీని గ్రామ సర్పంచ్ కాట్నా రాజు ప్రారంభించారు. కొత్తూర్ మండలంలోని మక్తగూడ గ్రామంలో రూ. 20లక్షల ఎన్ఆర్‌జిఎస్ నిధులతో నిర్మాణం చేపట్టిన మక్తగూడ గ్రామపంచాయతీ ఆదివారం సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ కాట్న రాజు మాట్లాడుతూ.... గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. తనను నమ్మి ఎన్నుకున్న ప్రజలకు ఎల్లవేళలా రుణపడి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ పోన్నమ్మ, వార్డు సభ్యులు శ్రీను, నరేష్, వరలక్ష్మి, రాములు, సౌజన్య, సుధాకర్, దేశ్యనాయక్, కోఆప్షన్ మెంబర్ చందునాయక్, నరసింహ ఉన్నారు.

ఇరుమూడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రంగారెడ్డి

ఆదిభట్ల జనవరి7,ప్రభాతవార్త : ఆదిభట్ల మున్సిపాలిటీలో మంగళపల్లి గ్రామంలో పాశం భాస్కర్ గౌడ్ గురుస్వామి ఆధన్వర్యంలో జరిగిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై ఆశీర్వదం తీసుకున్నారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....అయ్యప్ప స్వామి ఇరుముడి పూజ బ్రహ్మాండంగా జరిగిందని స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని దీంతో పాటు నియోజకవర్గంలో అన్ని సౌకర్యాలతో ఆనందంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ అయ్యప్ప స్వాములు అందరూ క్షేమంగా వెళ్లి శబరిమల నుంచి లాభంగా తిరిగి రావాలని కోరారు.

ఇరుముడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రంగారెడ్డి

వినోద్ నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

యువ నాయకుడు వినోద్ సేవలు మరులేనివి

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

నందిగామ, జనవరి 7, ప్రభాతవార్త కాంగ్రెస్ పార్టీ అంటే అమితంగా ప్రేమించే యువనాయకుడు జటావత్ వినోద్‌నాయక్ ఆకాల మృతిపట్ల షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాప్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదివరలో కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేసి తండాలో కాంగ్రెస్ నాయకులు ఎవ్వరు ముందుకు రాని సమయంలో కాంగ్రెస్ జెండా దిమ్మెకట్టి కాంగ్రెస్ ఉందని జెండా ఎగరవేసి నిరూపించిన మంచి యువ నాయకుడిని కోల్పోవడం పట్ల ఆయన విచారం వెలిబుచ్చారు. వినోద్ మృతి చెందారన్నా వార్త తనను బాధకలిగించిందన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఉన్నంతకాలం వినోద్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఎవరు అధైర్యపడొద్దని ఆయన కుటుంబ సభ్యులకు ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా వినోద్ నాయక్ దినకర్మలో ఆయన పాల్గొని వినోద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సర్పంచ్ జటావత్ రాజు నాయక్, రాందాస్ నాయక్, జంపా,ఆనంద్‌నాయక్, తుల్జా, తౌరియా, గోపాల్ నాయక్ లక్ష్మణ్‌నాయక్, సోమ్లా నాయక్, శ్రీను నాయక్, రెడ్డియా శ్రీధర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

అపూర్వ సమ్మేళనం

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పూర్వవిద్యార్థులు

ఇబ్రహీంపట్నం, జనవరి 7, ప్రభాతవార్త: మంచాల మండలం అరుట్ల ప్రభుత్వ పాఠశాలలో 1993-94 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. వారికి విద్య నేర్పిన అలనాటి గరువులు శ్రీనివాస్ గౌడ్, రంగారావు, యాదయ్య, రమణారెడ్డి, రవికుమార్, నర్సింగ్ రావు, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు వారి పదో తరగతి పూర్తయిన 30 ఏండ్ల తరువాత అందరు కలిసి అలనాటి మదుర స్మృతులు నేమరేసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గురువులు నేర్పిన విద్యను నేమరేరువేసుకున్నారు. గురువులు నేర్పిన విద్యతోనే సమాజానికి సేవ చేస్తూ నేటి తరానికి ఆదర్శంగా ఉంటామంటున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జంగయ్య గౌడ్, మేకల శ్రీనివాస్, నాగరాజు, మోహన్ రెడ్డి, మద్దెల రాజు, అనీష్, అరుణ, కృష్ణవేని, సరితలతోపాటు 70మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే

ప్రమాదంలో గాయపడిన బాధితుడిని ఆటోలో ఆసుపత్రికి తరలిస్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

కొడంగల్,జనవరి 7ప్రభాతవార్త కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మానవత్వాన్ని చాఉకున్నారు. ఆదివారం కొడంగల్ రావులపల్లి రోడ్డులో కొడంగల్ శివారులో బైక్ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన సమయంలో అటువైపుగా వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సంఘటనను గ్రహించి ప్రమాదంలో గాయపడిన బాధితుడికి బాసటగా నిలిచారు. క్షతగ్రాతున్ని ఆటోలో కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఆసుపత్రి డాక్టర్లకు ఫోన్ చేసి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కాగా సరైన సమయానికి ఆసుపత్రికి తీసుకురావడం వల్ల ఎలాంటి ప్రమాదం లేదని డాక్టర్లు తెలిపారు.

తంగడిపల్లిలో ఆధ్మాత్మిక వాతావరణం

తంగడిపల్లిలో హయగ్రీవ హోమాలు

చేవెళ్ల,జనవరి 7 ప్రభాతవార్త : చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామం ఆదివారం ఆధ్మాత్మిక వాతావరణం నెలకొంది. మీలక్ష్మి సమేత సుదర్శన నారసింహా లక్ష్మి హయగ్రీవ సరస్వతి హోమాలు వేదమంత్రోచరణల మధ

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చేవెళ్ల, జనవరి7,ప్రభాతవార్త : చేవెళ్ల మండల్ పరిధిలోని కౌకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 2004-2005 బ్యాచ్ విద్యార్థులు అంతారం గ్రామ పరిధిలోని డీవీఆర్ ఆగిరెడ్డి ఫాంహౌస్‌లో ఆదివారం సుమారు 20 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులందరూ కలిసి ఆత్మీయ సమ్మేళ నం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులందరూ కలిసి గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు వెంకటనారాయణ,ఉపాధ్యాయులు అనంతయ్య, రహీమ్ ,శివకుమార్, ప్రదీప్ రావు, మాణిక్యం, కిష్టయ్య, నీలిమ, ప్రసన్నదేవి, ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కల్వకుర్తి నేతలు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మార్యదపూర్వకంగా కలుసుకున్న కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు

ఆమనగల్లు, జనవరి06, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన పలువురులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆమనగల్లు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఇటికాల రమణారెడ్డి, ఎంపిటీసీల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, కడ్తాల మండలం ఎంపిటీసీ గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు మాజీ జడ్పీటీసీ, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డిలు జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో కలుసుకున్నారు. పుష్ప గుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలుతోపాటు ముఖ్యమంత్రిగా పదవిబాధ్యతలు స్వీకరించినందున ప్రత్యేకంగా అభినందించారు. ఈసంధర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందించాలని ఇరువురులు కోరారు.

గున్‌గల్ ప్రీమియర్ లీగ్ -4 ప్రారంభం

క్రీడాకారులకు టీషర్ట్స్ అందస్తున్న దృశ్యం

యాచారం జనవరి7,ప్రభాతవార్త : యాచారం మండల పరిధిలోని గున్‌గల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాసాని బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జిపిఎల్-4 ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ....యువత విద్యతో పాటు క్రీడలలలో పాల్గొన్ని మానసికవికాసం శారీరక దారుడయాన్ని పెంపొందించుకోవాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు బుచ్చిరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మధు సూదన్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ తోట్టిరెడ్డి రాజేందర్ రెడ్డి,గుంగల్ ఉప సర్పంచ్ కిరణ్ యాదవ్,మాజీ ఎంపిటిసి కాశమల్ల యాదయ్య,ఉపాద్యాయులు శ్రీనివాస్,గిరిమోని రవీందర్,సత్యనారాయణ రెడ్డి,బాసాని రాకేష్ రెడ్డి,సురేష్,అశోక్,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

గట్టుమైసమ్మ అమ్మవారి జాతర..ఏర్పాట్లపై చర్చ

ఘట్‌కేసర్‌లో జాతర ఏర్పాట్లపై ప్రజాప్రతినిధులు, పనిబాటల ప్రతినిధులతో మాట్లాడుతున్న ఈఓ భాగ్యలక్ష్మి

ఘట్‌కేసర్, జనవరి 7, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో ఈనెల 21న జరగాల్సిన గట్టుమైసమ్మ అమ్మవారి జాతరను 28వ తేదికి వాయిదా వేయాలని నిర్ణయించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఆదివారం ప్రజాప్రతినిధులు, కులసంఘాలు, పనిబాటల ప్రతినిధులతో ఆలయ ఈఓ ఎల్.భాగ్యలక్ష్మి సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ ఎంపిపి బండారి దాసుగౌడ్‌లతో పాటు కులసంఘాల నాయకులతో చర్చించారు. ఈనెల 21న జరగాల్సిన అమ్మవారి జాతరను ఒక వారం రోజుల పాటు వాయిదా వేయాలని నిర్ణయించారు. ఈనెల 21న నడిఊర్ల పండుగను పట్టణ ప్రజలు జరుపుకొని 28న గట్టుమైసమ్మ జాతరను జరుపుకోవాలని పెద్దల సమక్షంలో నిర్ణయించినట్లు తెలిపారు. 28న జరుపతలపెట్టిన గట్టుమైసమ్మ అమ్మవారి జాతరకు అవసరమైన ఏర్పాట్లు దేవాదాయ, మున్సిపల్ శాఖ అధికారులు పర్యవేక్షించి సిబ్బంది చేత చేయించాలని కోరారు. ఈసమావేశంలో కౌన్సిలర్లు, మాజీ వార్డుసభ్యులు, నాయకులు, కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా రొటెర్‌డ్యామ్ స్కూల్ వార్షికోత్సవం

ఘట్‌కేసర్, జనవరి 7, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ విజయపురికాలనీలోని రోటెర్‌డ్యామ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో వార్షికోత్సవం ఘనంగా జరిగింది. శనివారం నర్సరీ నుంచి రెండవ తరగతి చిన్నారులకు, ఆదివారం 3 నుంచి పదవతరగతుల విద్యార్థులకు వేర్వేరుగా వార్షికోత్సవ వేడుకలు జరిపారు. సహకారశాఖ అధికారి అనుముల శ్రీకర్, టిఈఎఫ్ మాజీ డైరక్టర్ ఎం.వాసుదేవ్‌లు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ చూపాలన్నారు. నేటి బాలబాలికలను తీర్చి దిద్దడంలో విద్యాలయాలు, ఉపాధ్యాయులు, యాజమాన్యాలు పాటుపడాలని వారు పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్ విద్యార్థులపై ఆధారపడి ఉంటుందని వారు తెలిపారు. పాఠశాల చైర్మన్ మందడి విజయసింహారెడ్డి ముఖ్యఅతిథులను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్య, కళ, క్రాఫ్ట్ విభాగాలలో అత్యధిక మార్కులు సంపాధించిన విద్యార్థులకు పతకాలను అందజేశారు. ఈకార్యక్రమంలో స్కూల్ డైరక్టర్ శ్వేతారెడ్డి, ప్రిన్సిపల్ రూపారెడ్డి, టీచర్లు, విద్యార్థుల తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

రొటెర్‌డ్యామ్ స్కూల్‌లో వార్షికోత్సవంలో పాల్గొన్న టిఈఎఫ్ మాజీ డైరక్టర్ వాసుదేవ్‌ను సన్మానిస్తున్న చైర్మన్ విజయసింహారెడ్డి, విద్యార్థినుల నృత్య ప్రదర్శన

దోషులను కఠినంగా శిక్షించాలి

ఆమనగల్లు, జనవరి06, ప్రభాతవార్త: మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామంలోని సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వసం చేయడాన్ని కల్వకుర్తి తాలూకా గౌడ సంఘం అధ్యక్షుడు చుక్కా తీవ్రంగా ఖండించారు. దోషులను వెంటనే గుర్తించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. విగ్రహం ధ్వంసం చేసిన విషయాన్ని తెలుసుకున్న అల్లాజీగౌడ్ ఆమనగల్లు మండల గౌడ సంఘం నేతలతో కలిసి ఆదివారం అవురుపల్లి గ్రామానికి వెళ్ళారు. ధ్వంసం తీరును పరిశీ లించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ పిరికిపంద చర్యగా అభివర్ణించారు. గౌడ సామాజిక వర్గం ఆత్మగౌరవం దెబ్బతీసేలా వ్యవహరించిన దోషులను వెంటనే అరెస్టు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాహసానికి ప్రతీక గా అల్లాజీగౌడ్ అన్నారు. కార్యక్రమంలో తాలూకా గౌడ సంఘం ఉపాధ్యక్షుడు గంగ రవిం దర్‌గౌడ్, ఆమనగల్లు మండల గౌడ సంఘం అధ్యక్షులు నిరంజన్‌గౌడ్, గజ్జ వెంకటయ్యగౌడ్, కార్యదర్శి సతీష్‌గౌడ్, నరసింహ్మాగౌడ్, పల్లె నారాయణగౌడ్, గజ్జ లక్ష్మిపతిగౌడ్, అరుకలి నిరంజన్‌గౌడ్, గజ్జె బాలకృష్ణగౌడ్ తదితరులు ఉన్నారు.

అవురుపల్లిలో ధ్వంసమైన సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని పరిశీలిస్తున్న చుక్కా అల్లాజీగౌడ్

తాండూరులో అయోధ్య ఉత్సవాలు

గోశాల సేవా సమితి ఆద్వర్యంలో మూడు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు

తాండూరు, జనవరి 7, ప్రభాతవార్త : తాండూరులో గోశాల సేవా సమితి ఆద్వర్యంలో భవ్య రామ మందిర ప్రారంభ ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చనున్నట్లు గోశాల సేవా సమితి ప్రతినిధులు తెలిపారు. అయోధ్యలో భవ్య రామమందిర ప్రారంభోత్సవాన్ని పురష్కరించుకోని గోశాల సేవా సమితి ఆద్వర్యంలో ఈ నెల 22నుండి మూడు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఉత్సవాలలో భాగంగా 22న మొదటి రోజు గోపూజ, వినాయక పూజ, రాముల వారి అభిషేకం, ఉదయం 11గంటలకు సీతా రాముల కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెండో రోజు 23న సీతారాముల ఊరెగింపు , నగర సంకీర్తనలు, అనం తరం మహా ప్రసాదం వితరణ కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. పట్టణ పురవీధుల గుండా ఊరెగింపు శోభాయమానంగా నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ఊరెగింపులో పాల్గొనే యువకులు, పురుషులు తెల్లటి దుస్తులు, మహిళలు కాషాయం చీరలు ధరించాలని కోరారు. మూడో రోజు సాయంత్రం గోశాలలో గీతా పారా యణం, సుదరకాండ పారాయణం, భజన కార్యక్రమాలు ఉంటాయని వివ రించారు. అయోధ్య ఉత్సవాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని గోశాల ప్రతినిధులు కోరారు.

నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం

ఆమనగల్లు, జనవరి06, ప్రభాతవార్త: కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సోమవారం ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి తెలిపారు. ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి ముఖ్య అతిథిగా ప్రారంభోత్సవంలో పాల్గొంటారని ఆయన వివరించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఉత్తమ పాలన అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రారంభోత్సవానికి నియోజకవర్గంలోని అన్ని మండ లాల పార్టీ శ్రేణులు హాజరుకావాలని కసిరెడ్డి కోరారు. కార్యక్రమంలో కండె భాస్కర్, రమాదేవి, కండె సత్యం, వస్పుల శ్రీశైలం, అలీమ్, గుర్రం కేశవులు, శివలింగం, నాజర్, సురేష్, కృష్ణ, జగన్ తదితరులు ఉన్నారు.

మత్తుపదార్థాల నిర్మూలనలో యువత ముందుండాలి

ఇబ్రహీంపట్నం ఎసిపి కె.ఎస్ రావు

ఇబ్రహీంపట్నం, జనవరి 7, ప్రభాతవార్త: మత్తుపదార్థాల నిర్మూలన అందరి బాధ్య తని అందులో యువత ముందుండాలని ఇబ్రహీంపట్నం ఎసిపి కె.ఎస్ రావు అన్నా రు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం సాధన కుటీర్‌లో జిఎస్ ఎఫ్ క్రిడా విభాగం ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథులుగా దేశ భక్తులు సిబిఆర్ ప్రసాద్, ఇబ్రహీంపట్నం ఎసిపి కె. ఎస్ రావు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిబిఆర్ ప్రసాద్ మాడ్లాడుతూ.. ప్రతిభావంతులకు సరైన సమయంలో చేయూతనివ్వడం అత్యవసరమని అందుకు తాను తన ఆస్తిలో 75శాతం ఇలాంటి కార్యక్రమాలకు ఉసయోగిస్తున్నానని అన్నారు. ఇబ్రహీంపట్నం ఎసిపి కె.ఎస్ రావు మాట్లాడుతూ..జిఎస్ఎఫ్ ద్వార గ్రామీణ విద్యార్థులకు ఇలాంటి అద్భుత అవకాశాలు కల్పించడం గొప్ప విషయమన్నారు. జిఎస్ఎఫ్ వ్యవస్థాపకులు సదావెంకట్ రెడ్డి మాట్లాడుతూ..సామి వివేకనంద చేసిన సేవలను కొనియాడారు. నాలుగు సంవత్సరాలుగా సాధన కుటీర్‌లో వాలీబాల్ పోటీలు నిర్వహించి గ్రామీణ యువతను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఇబ్రహీంపట్నం పరిసర గ్రామాలనుండి ఎంపిక చేసిన 12టీంలకు లీగ్ పద్ధతిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ పోటీలు ఈ నెల 12వ

మాట్లాడుతున్న ఇబ్రహీంపట్నం ఎసిపి కె.ఎస్ రావు

తేదిన ముగుస్తాయని అనంతరం విజయం సాధించిన టీంకు బహుమతులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎస్ఐ మారయ్య, జిఎస్ఎఫ్ క్రీడి విభాగం ఇంచార్జి శంకర్, నిర్వహకులు రాజు, వెం కటేష్, సురేష్, తదితరులున్నారు.

కూలిన చర్చిని పరిశీలించిన ఎమ్మెల్యే

కూలిన చర్చి శ్లాబ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త: కోహీర్ పట్టణంలోని లాలకుంటలో నూతనంగా నిర్మిస్తున్న మెథడిస్టు చర్చి శ్లాబ్ ఆదివారం కూలిపోగా ఒకరు మృతి చెందగా మరో 8 మంది గాయాలకు గురయ్యారు. విషయం తెలసుకున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్న క్షతగాత్రులను ఎమ్మెల్యే పరామర్శించారు. హైద్రాబాద్‌లో జరుగుతున్న బిఆర్ఎస్ పార్లమెంట్ నియోజకవర్గ సమీక్ష సమావేశంలో ఉన్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ప్రమాదం విషయం తెలుసుకుని సమావేశం నుంచి అర్ధాంతరంగా కోహీర్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించి క్షతగాత్రులను పరామర్శించారు.

9న జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలు

సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 7, ప్రభాతవార్త: కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 9న సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 10 గంటలలకు జిల్లాస్థాయి వక్తృత్వపోటీలు నిర్వహిస్తున్నట్లు నెహ్రూయువ కేంద్ర జిల్లా యువజన అధికారి ఎం రంజిత్ రెడ్డి తెలిపారు. మై భారత్-వికసిత్ భారత్ 2047 అంశంపై జిల్లా స్థాయి వక్తృత్వ పోటీల్లో పాల్గొనేందుకు 15 నుంచి 29 సంవత్సరాల వయసులోని వారు అర్హులన్నారు. భారత్-వికసిత్ భారత్ 2047 అంశంపె 7నిమిషాల వ్యవధిలో ఆంగ్లం, హింధీ, తెలుగు భాషల్లోని ఏదేని ఒక భాషలో ప్రసంగించాల్సి ఉంటుందన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన యువతకు ప్రశంసా పత్రం, మెమోంటోలను అందించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ. 1 లక్ష, రెండవ బహుమతిగా రూ. 50 వేలు, మూడవ బహుమతిగా ఇద్దరు విజేతలకు 25వేల రూపాయల చొప్పున అందించడం జరగుతుందన్నారు. వక్తృత్వ పోటీల్లో పాల్గొన దల్చిన యుత ఈ నెల 8న సాయంత్రం 5 గంటల లోపు నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో లేదా 9963056730లో సంప్రదించాలని సూచించారు.

సెర్ప్ నూతన కార్యవర్గం

సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 7, ప్రభాతవార్త: సంగారెడ్డి పట్టణంలోని పాత డిఆర్‌డిఏ ఆవరణలో సెర్ప్ ఎల్1 ఎల్2 యూనియన్ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యవర్గం అధ్యక్షులుగా యం శేఖర్, ఉపాధ్యక్షులుగా కె నగేష్, కార్యదర్శిగా బి దాసుబాబు, సహాయకార్యదర్శిగా పి.వరలక్ష్మి, కోశాధికారిగా వి.భాగ్యలక్ష్మిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటి బాధ్యులు మాట్లాడుతూ యూనియన్ అన్ని వేళలా అందుబాటులో ఉంటుందని, సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటామన్నారు.

జహీరాబాద్‌లో మహిళా శక్తి సదస్సు

జమీరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని 5మండలాలకు చెందినవారితో మహిళాశక్తి సదస్సును ఆదివారం పట్టణంలో నిర్వహించారు. జహీరాబాద్ నియోజకవర్గం నుంచి 12 సార్లు కాంగ్రెస్, 2 మార్లు బిఆర్ఎస్, ఒక మారు తెలుగుదేశం ఎమ్మెల్యేలుగా విజయం సాధించినా నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని, మహిళలపై జరుగుతున్న అణచివేత దోరణి నిర్మూలన కెసం మహిళలతో పోరాటానికి పూనుకున్నామని సిద్దు రావణ్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మహిళా శక్తి సంఘాలను ఏర్పాటు చేసి మహిళల్లో ఆర్థిక, సామాజిక, రాజకీయ భవిష్యత్తుపై మెరుగపడేలా తమ వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఫరీదా బేగం,అక్కి, సరిత, బుజ్జమ్మ, అఫ్రిన్ బేగం, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, సంగమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం

నిజాంపేట, జనవరి 7, ప్రభాతవార్త : మండల కేంద్రంలో ఆదివారం అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమాన్ని గురుస్వామి ప్రదీప్‌రెడ్డి స్వగృహంలో రెడ్డిశెట్టి రవి గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప పడిపూజ నిర్వహించడం చాలా గొప్ప విషయమని ఆ అయ్యప్ప అనుగ్రహంతో మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. అయ్యప్ప స్వాముల భజన సంకీర్తనలతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పెద్దపైడి నవీన్‌రెడ్డి, వీరమల్లు బాలకృష్ణ, రంజిత్‌గౌడ్, యాదగౌడ్, వెంకటేశం, సన్నిధానం అర్చకులు పంచాంగం వెంకటరమణ, ప్రముఖ బిల్డర్ పణ్యాల వెంకటరెడ్డి, మాజీ వార్డు సభ్యులు రామ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సోమేశ్వరస్వామి కళ్యాణోత్సవం

రామచంద్రాపురం, జనవరి 7, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాసనగర్ కాలనీలో ఆదివారం నిర్వహించిన సోమేశ్వస్వామి కళ్యాణోత్సవం, జాతర మహోత్సవాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జాతర ఉత్సవాలకు చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా స్వాగతం పలికి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు పుష్ప నగేష్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య యాదవ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఐలేష్ యాదవ్, బిఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, టిఆర్ఎస్వీ కో-ఆర్డినేటర్ కృష్ణకాంత్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా కోసం దరఖాస్తు చేసుకోవాలి

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 7 ప్రభాతవార్త: ఈశ్రమ్‌లో సభ్యత్వం చేసుకున్న కార్మికులు ప్రమాదశాత్తు మరణించిన, అంగవైకల్యం కలిగిన కార్మికుల కుటుంబాలు ఎక్స్‌గ్రేషియా కోసం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలోని లేబర్ ఆఫీస్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కార్మిక అధికారి యాదయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 31, 2022 వరకు సభ్యత్వ చేసుకున్న, మరణించిన కార్మికులకు వరిస్తుందన్నారు. ఫిబ్రవరి 19, 2024 లోపు సంబంధిత ధృవపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

చిన్నశంకరంపేట, జనవరి 7, ప్రభాతవార్త: మండల పరిధి సూరారం గ్రామానికి చెందిన సావిత్రి,దుర్గపతిల నివాస పూరిగుడిసే శనివారం రాత్రి ప్రమాదవశాత్తు దగ్ధమైంది. గ్రామానికి చెందిన వెంకటేశం, విట్టల్‌లు 35 కేజీలు, మైనంపల్లి స్వచ్ఛంద సంస్థ సభ్యులు రూ.2వేల రుపాయలను బాధిత కుటుంబసభ్యులకు ఆదివారం అందించారు. కార్యక్రమంలో సర్పంచి నీరజ, రామస్వామి, పవన్, రాజ్‌కుమార్‌లు ఉన్నారు.

వికాసిత భారత్ సంకల్ప యాత్రపై అవగాహన

నిజాంపేట, జనవరి 7, ప్రభాతవార్త : మండల కేంద్రంలోనూ, రజాక్‌పల్లి గ్రామాలలో ఆదివారం వికాసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు నిరుపేదల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గూర్చి ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసి తెరపై ప్రదర్శించారు. నిరుపేదల కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఉజ్వల గ్యాస్, ఆహార భద్రత అన్నయోజన, జల్ యోజన, ఆవాస్‌యోజన, ఆయుష్మాన్ భారత్ తదితర పథకాల గురించి వివరించారు. అనంతరం డ్రోన్‌ద్వారా ఉపయోగపడే లాభాలను వివరించి డ్రోన్‌ను ప్రదర్శించారు. అనంతరం వికాసిత క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్, నోడల్ ఆఫీసర్ మురళీకృష్ణ, గ్రామ సర్పంచులు అనూష, ధర్మాసునీత, ఉప సర్పంచులు బాబు, సత్యనారాయణగౌడ్, విద్యుత్ ఏఈ గణేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అయోధ్య అక్షింతల వితరణ

న్యాల్‌కల్, జనవరి 7, ప్రభాతవార్త: ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్య నుంచి శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో మండలానికి చేరుకున్న అక్షింతలను ఆదివారం మండలంలోని ఇబ్రహింపూర్, రాఘవాపూం, గంగ్వార్ గ్రామాల్లో శ్రీరామభక్తులు ఇంటింటికి తిరిగి అక్షింతలను వితరణ చేశారు. ఇళ్లకాడికి శ్రీరాముని నామాన్ని స్మరిస్తూ అక్షింతలతో చేరుకున్న భక్తులకు మహిళలు మంగళహారతులతో స్వాగతంపలికి అక్షింతలను గైకొని పూజామందిరంలో భద్రపర్చుకున్నారు. ఉదయంనుంచి సాయంత్రం వరకు ఇబ్రహింపూర్, రాఘవపూర్, గంగ్వార్ గ్రామాల్లో శ్రీరామ నామ స్మరణతో మార్మోగాయి. ఆయా కార్యక్రమాల్లో ఇబ్రహింపూర్‌లో కె.భూమన్న, బి.శివ కుమర్, జగ్గు స్వామి, మనోహర్‌పాటిల్, కాశప్ప తదితరులు పాల్గొన్నారు.

వనదుర్గమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు(ఇన్‌సెట్‌లో భవానిమాత)

భక్తుల సందడితో వనదుర్గ భవాని మాత క్షేత్రం

పాపన్నపేట, జనవరి 7, ప్రభాతవార్త: జగత్‌జనని ఏడుపాయల వనదుర్గ భవానిమాత క్షేతం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో పిల్లా పాపలతో ఆలయానికి చేరుకోవడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసాయి. భక్తులు మొక్కుబడిలో భాగంగా తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి బోనాలు, ఒడిబియ్యం సమర్పించి అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటీ చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఇఓ మోహన్‌రెడ్డి, సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు. భక్తులతో అర్చకులు శంకర్‌శర్మ, పార్థివ శర్మ, నాగరాజుశర్మ, మురళిశర్మ, రాజశేఖర్‌శర్మ వేద మంత్రాలు వల్లిస్తూ పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తన సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి



దత్తగిరి కాలనీలో కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న చంద్రశేఖర్

జహీరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త: పట్టణంలోని దత్తగిరి కాలనీలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆదివారం మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్యకర్తలకు అందుబాటులో ఉండేందుకే కార్యాలయాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. స్థానికంగా ఉంటూ నిత్యం కార్యకర్తలకు అందుబాటులోఉంటూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, జహీరాబాద్, కోహీర్, న్యాల్‌కల్, మొగుడంపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నరసింహారెడ్డి, పి రామలింగారెడ్డి, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, మక్సూద్, పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

భూంగోండేశ్వర మహారాజ్ అడుగుజాడల్లో నడుచుకోవాలి

ఎమ్మెల్యే సంజీవరెడ్డి



భూంగొడేశ్వర్ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సంజీవరెడ్డి

నారాయణఖేడ్, జనవరి 7 ప్రభాతవార్త: భూంగోండేశ్వర మహారాజ్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఎమ్మెల్యే డాక్టరు పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ పట్టణంలో కరస్‌గుత్తి రోడ్డులో మొదటి సంవత్సరం వార్షికోత్సవం కార